# కొత్తనీరు — ఏ.ఆర్. కృష్ణ

ఎన్నడూలేనిది శివరావు నుండి మూర్తికి ఉత్తరం వచ్చింది. తాను వస్తున్నానని, కమలతో పాటు హోటల్లో తప్పక కలుసుకోవాల్సిందని రాసాడు. ఒక్క నిమిషం క్రితం వరకు ఎటువంటిమనిషి దగ్గరన్నా, ఎటువంటి పనైనా చేయడానికి సిద్ధ పడ్డ మూర్తికి శివరావుని కలుసుకోవాలంటే మనసిచ్చ గించలేదు. తను బొంబాయికి వచ్చి ఏడేళ్ళయినా, పట్టుమని ఏ ఉద్యోగమూ పది నెలలయినా చేయలేక పోయాడు. చేస్తూ వున్న మిల్లు ఉద్యోగం కూడా నాల్గురోజుల క్రిందనే మిల్లు మూసేయడంతో ఊడిపోయింది. భార్యా, ఇద్దరు పిల్లలూ, తనూ, ఆమోటారు గారేజిలోనే తింటానికిఏమీ లేక మాడుతున్నా, సంపన్న బంధువైన శివరావును కలుసుకోవాలంటే కాళ్ళు కదలలేదు.

ఉత్తరాన్ని భార్యముందు పడేసి ముందుకు నడిచాడు మూర్తి. వంటివాడి మీది ఈగలు విసురుతూనే, ఉత్తరాన్ని తీసుకొని ఇంకోసారి చదువుకుంది కమల. ఎక్కడకనో గారేజి నుండి బయట పడబోతున్నాడు మూర్తి.

"అయితే నీవు వెళ్ళనక్లేనా, మూర్తీ" అండిగింది కమల.

"ఏమో, కమలా, ఈ పరిస్థితిలో అతన్ని నేను కలువలేను" అన్నాడు మూర్తి.

"కలుసుకోమని కోరినా, కలవనంటే ఎలా?"

ఉంగరం తెగిన చెప్పులు తొడుక్కుంటూ విని ఊరుకున్నాడు.

"కలవడం మాత్రం అవసరం కాదూ, ఈ అయిదేళ్ళా నీ, నా... అనే వాళ్ళు లేక ఎల్లాగో అల్లాగడిపాం. అతనైనా బొంబాయికి వస్తూ పాత స్నేహితం మరవలేక..."

ఇంకా మాట పూర్తిగాకుండానే "హు... ఈ బోడి మొగంతో నన్ను చూడమనక పోతే అంత అవసరమనుకుంటే మవ్వెళ్ళిరాకూడదూ?" అని చరచరా ముందు గేట్లోంచి వీధిలోకి నడిచాడు మూర్తి.


"అందుకనే, ఈ అయిదేళ్ళా ఇల్లా అవస్తలు పడుతన్నాం." అని అనుకుంటూ పిల్లల్ని చూసుకొని కుమిలిపోయింది కమల.

మూర్తి బజార్లో నడుస్తున్నాడన్న మాటేగాని, ఆలోచనలు కొన్ని మైళ్ళు వెనక్కి ముందుకూ పరుగెడుతున్నాయి. ఈ పాటికి శివరావు బొంబాయి చేరుకుని వ్రాసిన ప్రకారం తాజ్ హోటల్లో మకాంవేసి వుంటాడు. అక్కడే తనను, కమలతో పాటు కలుసుకోవలసిందని కోరాడు. మర్నాడు ఉదయం ప్లేనులో విదేశాలకు పోతున్నాడు అవును, అతడు ధనవంతుడు.

విదేశయాత్రకు పోతున్నాడు, అతను తలుచుకుంటే ఏం చేయలేడు? కాని అతను చేయలేక పరాజితుడైన ఆ ఘట్టం అతని కళ్ళముందు కనిపించింది. తనకు, కమలా, శివరావులు కాలేజిలోనే పరిచయమయ్యారు. మొదట్లో తనకు కమల శివరావు మేనమామ కూతురని తెలియదు. కమలను భూమి మీద పడేసి ఆమె తల్లి చిన్నప్పుడే పోయింది. అప్పట్నుంచీ కమల శివరావు గారింట్లోనే పెరిగింది. కమల తండ్రి ఎక్కడుంటున్నాడో ఎవ్వరికీ తెలియదు. తనూ, శివరావు బి.ఏ.చదువుతూంటే కమల ఇంటరులో వుండేది. తనకు కమల పరిచయమయింది. కాలేజీ వార్షికోత్సవ నాటక సమయంలోనే తామిద్దరూ "రాణీ సంయుక్త" నాటకంలో నాయికా, నాయకులుగా కలుసుకున్నారు. అప్పటి నుండీ స్నేహం రోజు రోజుకి పెరగసాగింది. శివరావు తన క్లాసులోనేవున్నా, ముందు వరుసలో కూర్చొని, ఎవరికీ అంటనట్లుండేవాడు. శివరావింటికి తాను పోతూండేవాడు కమలను కలుసుకోవడానికి. తానెక్కువగా కమలతో మాట్లాడడం శివరావుకి నచ్చేదికాదు. కమల మాత్రం తానంటే ఎక్కువ ఆతురత చూపేది. రెండు మూడు రోజులు కలవకపోతే ఎంతో నిష్టూరం వేసేది. వాళ్ళవాళ్ళకి ముఖ్యంగా శివరావుకి తనతో స్నేహం కష్టంగా వుంటోందని గ్రహించి, పరీక్షల సమయం కూడా గదాయని తను కొన్నాళ్ళు అటు వెళ్ళడం మానాడు. పరీక్షలయి, ఇక తన వూరికి శెలవులకి పోయే ప్రయత్నంలో వుండగా హఠాత్తుగా ఆ తెల్లవారకుండానే కమల వచ్చి తలుపు



కొట్టేంది. తనను బలవంతంగా శివరావు కిచ్చి వివాహం చేయడానికి వాళ్ళ మేనత్త పట్టు పట్టేందని, శివరావు తండ్రికి ఇష్టం లేక పోయినా ఆమె ఊరుకునేటట్లు లేదనీ, అతని సంకుచిత బుద్ధి, స్వార్థం తన కసహ్యమని హృదయం విప్పి చెప్పింది. తానైనా ఇంత డబ్బు గలవాడైతే కమలను సుఖపెట్టవచ్చునునుకుంటే తన సామాన్య తండ్రి డజనుమంది సంతానంలో తానొక్క డాన్నె; అటువంటి సమయంలో కమల ఎట్లా అతన్ని సాహసుణ్ణి చేసిందీ, తమిద్దరూ కలసి ఆనాడే, చదువులు పూర్తి చేసుకోకుండా, బొంబాయికి పారిపోయి వచ్చి, ఎట్లా రిజిష్టరు వివాహం చేసుకున్నదీ అవన్నీ మూర్తి



కళ్ళకు కట్టాయి. ఎంత ధనవంతుడయినా, శివరావు ఈ విషయంలో మాత్రం ఓడిపోయ్యాడు. కాల ప్రవాహంలో ఐదేళ్ళ గడిచిపోయినాయి. ఏనాడూ జాబు వ్రాయని శివరావు టెలిగ్రాం ఇచ్చాడు. అతన్ని




కలుద్దామంటే మనసిచ్చగించలేదు.

ఈ విషయాన్ని ఎట్లాగైనా మరిచిపోదామని, రోజు గడిచే సంగతెలాగా అని ఆలోచించుకుంటూ మూర్తి దగ్గరలో వున్న బీచ్ ఒడ్డుకు చేరుకున్నాడు.

ఆ సాయం సమయానికల్లా వేలాది జనం జంటలు జంటలుగా అక్కడికి చేరుకుంటున్నారు. ఆ రంగు రకరకాల మనుష్యుల మధ్య నుంచి ఆ ఒడ్డునే పడి ముందుకు పోతున్నాడు మూర్తి. సూర్యుడు అస్తమించ బోతూ ఎర్రపడ్డాడు. తన ప్రక్క నుంచి ఎందరో మనుష్యులు దూసుకుపోతున్నారు. వీళ్ళకి ఏ చింతలూ వుండవా? తానిట్లా బాధపడడానికి తన హృదయ దౌర్బ ల్యమే కారణమేమో! ఏ విధంగానైనా ప్రతి మనిషి బ్రతికిన నాల్గు రోజులు సుఖపడి చావడమే మానవాశయ మేమో అనుకున్నాడు. బీచ్ ఒడ్డున దీపాలన్నీ ఒక్కసారి వెలిగాయి. కనుమసక చీకటికి కాంతి వచ్చింది. తన కళ్ళ ఎదుట కొన్ని గజాల దూరంలో ఇసకదిబ్బకి ప్రక్కగా ఒక స్త్రీ- పురుషుల జంట కూర్చొని ఏమో మాట్లాడుకుంటున్నట్టు చూచాడు. ఆ కాంతిలోనే పోల్చుకున్నాడు. తన కమల...... ఒక్క అడుగైనా ముందుకు సాగలా...... తాను ఎవర్నైతే కలవలేక పోయాడో అతడూ, తన భార్యా...... వెనుదిరగ బోయాడు. కాని వాళ్ళిద్దరూ లేచి నవ్వుకుంటూ పైకి వచ్చి అక్కడే తయారుగావున్న మోటారు టాక్సీలో ఎక్కి మాయమయ్యారు. మూర్తి తన కళ్ళను నమ్మలేక పోయాడు. ఎందుకో ఒకసారి మనసులో ఇంటి దగ్గర పిల్లలు తళుక్కుమన్నారు. వడివడిగా వచ్చిన దోవనే గారేజికి దారితీసాడు.

ఇంటికి చేరుకునేటప్పటికి వంటివాడు గారేజి దద్ద రిల్లేటట్లు గుక్కపట్టి ఏడుస్తున్నాడు. పెద్దవాడు రేకు ముక్కతో నేలను కొడ్తూ ఏడ్పు ఆపాలని ప్రయత్నిస్తు న్నాడు. వంటివాడ్ని బయట తిప్పేదాక వాడూరుకోలేదు. పెద్దవాడొచ్చి ఆకలేస్తుందన్నాడు. లోపలికెళ్ళి గారేజి అంతా గాలించాడు. తింటానికేమీ దొరకలేదు. మూర్తి కళ్ళు తుడుచుకుంటూ గారేజీ బయట చెట్టునీడన నిలబడ్డాడు. గుడ్డి వెన్నెల కొందరిపై పడుతోంది. పెద్దవాడు గారేజీలోనే చప్పుడు చేయ కుండా పడుకున్నాడు. ఇంటివారి [illegible]



రేడియో ఏదో సన్నగా పాడుతోంది. అట్లా అతను ఎంతసేపున్నాడో? ఇంటివారి గేటుముందు ఒక టాక్సీ ఆగింది. వాళ్ళిద్దరూ అలా ఇంటికి కూడా వస్తారని అను కోలేదు. 'వీళ్ళకి సిగ్గన్నా లేదా' అని మండిపడ్డాడు. కమల కారు దిగింది. డ్రైవరు సామాన్లు ఏవో దింపాడు.

"మూర్తిని కూడా కలుసుకుంటా కమలా" అన్నాడా యువకుడు. ఆ గుడ్డివెన్నెల్లో "ఇంకా రాలేదను కుంటాను, శివరావు" అని వెంటనే జవాబిచ్చింది కమల. అతను గుడ్‌నైట్ అన్నాడు. ఆమె గుడ్‌నైట్ అంది. కారు తుర్రుమంది. కమల ఏవో పెట్టెలు వగైరా మోసుకుంటూ గారేజి వైపు వచ్చింది. చెట్టునీడలో వంటివాడ్ని ఎత్తుకుని వున్న మూర్తిని చూసి "నిద్ర పోయాడా" అంది. సామాన్లు గారేజీలో దింపి వంటి వాడ్ని అందుకుంది. మాట్లాడకుండా చూస్తున్నాడు మూర్తి. ఆమె ఏమిటేమిటో మాట్లాడుతోంది. సామా న్లన్నీ వర్ణిస్తోంది. పిల్లల్ని లేపి బిస్కట్లు తినమంది. వాళ్ళు సంతోషంతో తింటున్నారు. ఒక పెట్టె తీసి మూర్తి ముందు పెట్టింది. రెండు సూట్లు- గేబిర్డేన సూట్లు- ఆ దుస్తుల తెల్లనల్ల చారలు మూర్తికి తాచుపాముల్లాగ కనిపించాయి. ఆమె ఏమో చెప్తోంది. అతడు అలాగే చూస్తున్నాడు. సూట్లు పూర్తిగా విప్పి చూపుతోంది. మళ్ళా మడిచి పెట్టెలో పెడుతోంది. పాములవాడు తాచుపాముల్ని బుట్టలో పెట్టాడనుకున్నాడు. ఏవో తినమంది. తానేదో స్నేహితులతో తిన్నానని అబద్ధ మాడాడు. చివరికి తానే ఓడానని ఒప్పుకున్నాడు. తెల్ల వారింది.

కమల ఆ రోజు చాలా ప్రొద్దున్నే లేచింది. అవీ ఇవీ సర్దుకుంది. మంచి బట్టలు కట్టుకుంది. బయలుదేరి అవతల వీథిలో వున్న మంచి ఇంటిని కిరాయికి మాట్లాడి తిరిగి వచ్చింది. ఎక్కడకు వెళ్ళిందో అని చూస్తూ కూర్చున్న మూర్తితో అంది-

"ఆ వీథిలో ఫ్లాట్ బాగుంది. మాట్లాడొచ్చాను. ఇక మనం అక్కడే వుండొచ్చు".

మూర్తి ఏమీ అనలేదు. ఆమె చెప్పకుపోతోంది-

"రాత్రే చెప్పాగా, అతడు మన కష్టాలు విని బాధ పడ్డాడు. సుఖపడండని పది వేలకి ఈ చెక్కూ, కొంత రొక్కం ఇచ్చాడు. నిన్నేదైనా వ్యాపారం చెయ్యమన్నాడు. ఐదేళ్ళలో ఎంతగా మారిపోయాడనుకున్నావ్ మూర్తీ."

ఏదో అందామని నోటిదాకా మాట వచ్చింది కాని అనలేక పోయాడు.

"నా ద్వారా ఇచ్చాడని సంకోచిస్తున్నావా మూర్తీ! ఇంకా నువ్వు మారలేదు కదూ!" అంది. ఆమెకి ఆ రోజు జ్ఞాపకం వచ్చింది. మూర్తికి ఉద్యోగం లేక బాధపడుతున్నప్పుడు తాను ఒక నెల ఉద్యోగం చేసింది. ఆ ఉద్యోగం కారణాంతరాలవల్ల ఒక నెలే చేయగల్గింది. ఆ నెల బాపతు జీతం తీసుకొచ్చి మూర్తికిస్తే పరాయిగా బాధపడ్డాడు. తానే తన చేతిమీదే ఆ నెల గడిపింది. అది జ్ఞప్తికి వచ్చింది.

పిల్లలు మారాం చేస్తూ వుంటే వాళ్ళ ముందు రాత్రి తెచ్చిన తినుబండారాలు తోసింది. మూర్తి ఏమను కున్నాడో ఏమో లేచి నిలబడ్డాడు. తువ్వాలొకటి మీదేసుకుని ఎక్కడికో బయలుదేరిపోతున్నాడు.

"ఇప్పుడెక్కడికి" అంది కమల.

"కాస్త మా ఊరు పోదామనిపించింది" స్థిరంగానే అన్నాడు.

"ఇన్నాళ్ళ నుంచి ఏమైంది ఈ తెలివి" ఎన్నడూ అనని మాట ఈనాడు అన్నది.

"ఇంకా నయం, ఈనాడైనా మేలుకుంటున్నా" అని నిశ్చయంగా నడవబోయాడు.

పెద్దవాడు అర్థం చేసుకున్నాడల్లే వుంది. "నాన్నా" అంటూ తండ్రి కాళ్ళకి బందెం వేశాడు. కమలవేపు చూశాడు. అనుకోకుండా కమల కళ్ళలో నీటి బిందు వులు తొణికిసలాడుతున్నాయి. "ఇదంతా ఎవరి కోసం" అని అంటున్నట్లు కనిపించాయా నీళ్ళు. తీరని అనుమానం, ఆరని ఆవేదన మనస్సుని పట్టుకొని పీడి స్తున్నాయి. "నిజంగా ఇదంతా ఎవరికోసం చేసింది" అనిపించింది. "పాలని తాగడానికి వీల్లేదు. నీళ్ళని పార బోయడానికి వీల్లేదు" అలాగుంది అతని పరిస్థితి. ఆమె మాట్లాడలేక కంటి నీళ్ళని ఓపింది. అతను ఆగలేక పోయాడు. ఈ సమాజంలో జీవితం గడపాలంటే తనకొక ఉక్కు శరీరమూ, రాతిగుండె అవసరమను కున్నాడు. మనస్సు అనేది లేకుండా హృదయాన్ని

గాథావళి

ఆంధ్రరత్న

## గోపాలకృష్ణయ్యగారి హాస్య ప్రియత్వం

ఒకసారి 'దేశోద్ధారక' కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు గారి సన్మాన సభ జరిగింది. పెద్దలందరూ నాగేశ్వరరావు గారి గుణగణాలనూ, దాతృత్వాన్నీ, పత్రికా ప్రచురణను కొనియాడుతున్నారు.

శ్రీ దుగ్గిరాల గోపాలకృష్ణయ్య వంతు రాగానే ఆయన వేదిక నెక్కి ఆశువుగా

"ఆంధ్రపత్రికనిచ్చి, అమృతాంజనము
చేత
తల నొప్పి పోగొట్టు దలచె నెవడు"

అని చదివినారు. ఆ పద్యం వ్యంగ్య గర్భితంగా వుండడం వల్ల పద్యః స్ఫూర్తి గల సభికులు పకాలున నవ్వకుండా వుండలేకపోయారు. బయటకు అది ప్రశంసగా వుంది. "ఆంధ్రపత్రిక ద్వారా ఆంధ్రులకూ, ఆంధ్ర భాషా సారస్వతాలకూ, కవులకు, రచయితలకు గొప్ప సేవ చేస్తున్నారనీ, మానవులకు తరుచుగా వచ్చే జలుబూ, పడిసెం, తలనొప్పి, కీళ్ళ నొప్పులూ వగైరాల వల్ల కలిగే బాధలను అతి చౌకగా అమృతాంజనం ద్వారా నయం చేస్తున్నారని ప్రశంస.

అంతర్గతంగా స్ఫురించే వ్యంగ్యం ఏమంటే నాగేశ్వర రావుగారు తాము ప్రచురిస్తున్న ఆంధ్రపత్రికను చది వినవారికి తప్పకుండా తలనొప్పి వస్తుందనీ ముందే ఎరిగి ఆ శిరోభారంతో ఎవరూ బాధ పడకుండా వుండాలనే ఉద్దేశంతో అమృతాంజనం కూడా కనిపెట్టారని! సున్ని తమైన గోపాలకృష్ణయ్యగారి హాస్యానికి రసజ్ఞులైన నాగే శ్వరరావు గారు కూడా ఆనాడు ఆనందించేరట.

ఒకసారి ఓ సారస్వత సమావేశంలో 'ఎంకి పాటలు' గేయ కవిత్వం మీద గోష్ఠి జరిగింది. శ్రీ నండూరి సుబ్బారావు గారు ఎంకి పాటల ద్వారా పామర ప్రజల నిజ జీవితాలను, ప్రేమ తత్వాన్ని గానం చేసి ఆంధ్ర సారస్వతంలో స్థిర స్థానాన్ని పొంది, ఆంధ్రప్రదేశ మంతటా సంచలనం సృష్టించిన రోజులవి.

గోపాలకృష్ణయ్యగారు ఎంకి పాటల కవిత్వాన్ని సహజ హాస్య ధోరణిలో 'కొత్తిమెర కవిత్వ'మన్నారు. కొత్తిమెర ఆ రోజుకారోజే హృద్యం, రుచ్యం, ఆస్వాదం అవుతుం దని, అంతకు తొలి రోజైతే శేతద్రై పసరు వాసన వేస్తుందని, ఆ మరునాటికైతే ముదిరిపోయి పిప్పి కదు తుందనీ, అలాగే- ఎంకి పాటలు కూడా ప్రస్తుతానికి కొత్తగా బాగానే వున్నాయని చమత్కరించేరు. ఈ చమత్కారం వ్యంగ్య గర్భితంగా చేసిన ప్రశంస.

- సిద్ధాంతి యస్వీయస్.
సుబ్రహ్మణ్యం


డాక్టర్ కొత్త రవీంద్రబాబు
నవలిక
మా మంచి
మాస్టారు
వస్తుంది త్వరలో

బంధించి ఎండావానలకు ఓర్వగలిగే ఇనుప దేహాన్ని దాల్చ డానికి నిశ్చయించాడు. ఏమైనా సరే, అని పెద్దవాణ్ణి చేతులలోకి తీసుకొని అక్కడే కూలబడ్డాడు.

ఇక కమల ఆలస్యం చేయలేదు. ఆ రోజే కొత్త ఇంటికి నివాసం మార్పించింది. బ్యాంకు నుంచి అవసర మైనంత డబ్బు తెప్పించింది. ఇదివరకే నిర్ణయించుకున్న 'ప్లాను'' లాగ చకచకా పనులన్నీ చేయించింది. మూర్తి ఒక యంత్రంలాగా చెప్పిన పనల్లా చేస్తున్నాడు. కమలకి ఇదివరకటికంటె ఒక మెట్టు పైగా స్థానమిచ్చాడు. తాను శాబేదారుగా పెట్టుబడిదారు చెప్పిందల్లా చేస్తున్నాడు. రెండో నెల తిరగక మునుపే వ్యాపారంలో లాభాలు కన్పడుతున్నాయి. ఎండకు ఎండిన చెట్టు వసంతంలో చిగురుస్తోంది.

ఒక రోజు కమలపేర ఒక ఉత్తరం వచ్చింది. ఆమె పినతల్లి కూతురు రాజ్యం వ్రాసింది. రాజ్యం పెళ్ళయిన తర్వాత సరిగ్గా ఒక సంవత్సరమైనా కాపురం చేయ కుండానే ఆమె భర్త గతించాడు. దరిద్రంతో ఆమె బాధపడుతోందని ఉత్తరం చదవకముందే గ్రహించు ంది. కమల ''తననీ సమయంలో ఆదుకోకపోతే గత్యంతరం లేదని, ఇప్పుడు మీ పరిస్థితులు బాగున్నాయి బట్టి తనను కాపాడమని'' కోరింది.

ఇక్కడ పిల్లలూ, పనీ, వ్యాపారం తనకీ కష్టంగానే ంది. రాజ్యాన్ని వెంటనే బయలుదేరి రమ్మని మని




యార్డరు చేసింది. వారం రోజులు కాకమునుపే రాజ్యం బొంబాయికి చేరుకుంది. వంటా, పిల్లల విషయం, రాజ్యానికి అప్పజెప్పింది. రాజ్యం, తాను కూడా మూర్తికి వ్యాపారంలో సహాయపడ సాగారు.

మధ్య మధ్య మూర్తికి తీవ్రాలోచనలొచ్చేవి. కమల పైన అనుమానం అల్లాగే వుండిపోయింది. సిద్ధాన్నం ఎంగిలి అయిందని బాధపడ్తున్నాడు. స్పష్టంగా ఆ విషయం కమలని అడగలేకపోతున్నాడు. అప్పుడప్పుడు ఆమెని సహించడం కూడా కష్టమవుతోంది అతనికి.. అతని ప్రవర్తన ఆమెకు అంతుపట్టడం లేదు. పైగా' అమిత ఆశ్చర్యాన్ని కల్గిస్తోంది. తనని ఎప్పుడూ తప్పించు కుని తిరగడం చూసి, అతని భయానికి, సందేహానికి కారణం శివరావు ఇచ్చిన ధనమే కారణమయి వుంటుం దనుకుంది. అతన్ని మామూలు పరిస్థితికి తీసుకురావ డానికి ఎన్నోసార్లు తానే ప్రస్తావన తెచ్చింది. హృదయం విప్పి చెప్పాలని ప్రయత్నించింది. మూర్తే మాటల మధ్యలో తుంచి వ్యాపారం విషయం ఎత్తేవాడు. కదిలిస్తే ఎటు తేలుతుందో అని బాధపడ్తున్నాడు. అగ్నిపర్వతం లోలోపల కుతకుతలాడుతోంది. రాత్రిం బగళ్ళు ఎక్కు వుగా దుకాణంలోనే గడిపేవాడు. ఎప్పుడన్నా ఇంటి దగ్గర పడుకునేవాడు. నోరు విప్పి అడగనూ లేదు. తనను సమాధానపరుచుకోనూ లేదు.

వ్యాపారం పెట్టి సంవత్సరం పూర్తి కావస్తోంది. పెట్టుబడికి రెండింతలుగా లాభాలొస్తున్నాయి. ఎన్నాళ్ళు ఈ విధంగా గడిచేదో చెప్పలేం కాని, ఒక రోజున హఠాత్తుగా ఒక టెలిగ్రాం వచ్చింది. శివరావు విదేశ యాత్ర పూర్తిచేసుకుని బొంబాయికి తిరిగి

చక్కటి ఇస్త్రీ మడతలు
షోకైన వస్త్రధారణకు ప్రతీకలు
వేడిమికి పేరైన పరికరాలు
JOHNSON నుండి
సుప్రీం
ఆటోడీలక్స్



• సమర్థవంతమైనది • దృఢమైనది • విశ్వసనీయమైనది
తేలిక మరియు ఘనమైన రకాలలో లభిస్తాయి.
ఇంతేకాదు వివిధ శ్రేణులలో ఆటోమేటిక్ మరియు
నాన్-ఆటోమేటిక్ విద్యుత్ ఇస్త్రీపెట్టెలు లభిస్తాయి
BLUMAC Blumac Electricals India

శీఘ్రంగా, సులభమైన
మార్గంలో వేడినీటి
స్నానం కొఱకు
JOHNSON
ఇమ్మర్షన్ హీటర్



• ప్రత్యేకమైన రాగి ట్యూబింగ్-
మరింత సమర్థతతోకూడి సురక్షితమైనది;
దీర్ఘ కాల మన్నికైనది.
• డొమెస్టిక్ మరియు ఇండస్ట్రియల్
మోడల్‌లలో వివిధ వాట్టేజ్ శ్రేణులలో
ఆంధ్రప్రదేశ్‌కు పంపిణీదార్లు :
Mahavir Combines
కాంచన జంగ కాంప్లెక్స్, కింగ్ కోఠీ, హైదరాబాదు-500 001
అన్ని ప్రముఖ షాపులలోను లభించును
Parade/BE/8717

వస్తున్నాడు. రేపు ఉదయం ప్లేనులో దిగబోతున్నాడు.

రాత్రి ఎనిమిది గంటలకు మూర్తి దుకాణాన్నుంచి ఇంటికి వచ్చాడు. కమల ఆత్రంగా చూసింది. అతనికి స్వాగతమీయడానికి తాను చేయబోయే ఏర్పాట్లు అన్నీ గుక్కతిప్పుకోకుండా చెప్పుతోంది. అంతులేని సంతోషం ఆమె ముఖమండలంలో తాండవిస్తూ వుండడం మూర్తి చూశాడు. ఈ ఆరేళ్ళ మధ్య ఇంత ఆనందంగా కమలను ఎన్నడూ చూడలేదు. అతనిలోని అనుమానానికి వేళ్ళు పాదుకున్నాయి. రాజ్యం అన్నం వడ్డించి పిలిచింది. కల్లోలిత మనస్సుతోనే భోజనం పూర్తి అయిందనిపించాడు.

“అదేమిటి బావా, ఈ పూట బొత్తిగా అన్నం తినలేదు” అంది రాజ్యం. రాజ్యంవేపు చూశాడు. ఎంత నిష్కల్మషంగా అడిగింది అనుకున్నాడు.

తన గదిలోకి వచ్చి అల్లాగే కుర్చీలో కూలబడ్డాడు. కమల ముఖమండలంలో చూచిన సంతోష లాస్యం అతని మనోలోకాన్ని చికాకుపరిచింది. చిచ్చుపెట్టింది. ఆ చిచ్చుకు సహాయపడే పెనుగాలిలా విసురున ప్రవేశించింది కమల ఆ గదిలోకి.

కుదురుగా కూర్చున్నాడు మూర్తి కుర్చీలోనే. తాను తెచ్చిన నీళ్ళగ్లాసు, బిళ్ళల సీసా ముందు బల్లపై పెట్టింది రోజూలాగానే. ఆ తెల్లగ్లాసులోని మంచినీళ్ళను ఎన్నడూ అంత దీక్షగా చూడనిది, ఇవ్వాళ చూస్తున్నాడు. రోజూ పడుకునే ముందు మందుతోపాటు తాను త్రాగే నీళ్ళే. కాని, ఇవ్వాళ ఎందుకో పట్టిచూడాలనిపించింది. లైటు ఎదురుగా గ్లాసు ఎత్తి చూచాడు. నీళ్ళలో ఏదో నలకలున్నట్లు కన్పించాయి. తిరిగి బల్లమీద పెట్టేశాడు. కమల రాజ్యాన్ని పిలిచి ఇంకో గ్లాసుతో నీళ్ళు తెప్పించింది. మందుబిళ్ళ వేసుకొని రాజ్యం తెచ్చిన నీళ్ళు తాగి అల్లాగే కూర్చున్నాడు.

“మూర్తీ! నీ విట్లా వుండడం నాకేం బాగుండలా. రేపు మనం అతనికి స్వాగతం ఇయ్యాలి సుమా” అని అంది కమల.

“నన్ను బాధపెట్టకు కమలా”

“బాధేమిటి మూర్తీ, రోజూ ఇదే మాట, మాట మాటకీ బాధంటూ నేను నీకంత బాధని ఏం చేశాను” అని గుచ్చి అడిగింది. ఆమె సహనం అంచులు దాటేటట్లుంది.

“నువ్వేమీ చేయకపోతే నాకీ బాధ వుండేది కాదు”

“అదే, నేనూ అడుగుతున్నా, తేల్చి చెప్పండి మీ బాధేమిటో”

“ఏమిటి చెప్పేది, నన్ను విసిగించక అవతలికి వెళ్ళు. నీ ఇష్టం. ఏం చేయదల్చుకుంటే అది చేసుకో” అని చాలా తీవ్రంగా అన్నాడు.

“అబ్బ, మూర్తీ నువ్వింతగా మారిపోతావని నే కలలోనన్నా అనుకోలేదు” అంటూ చరచరా లోపలికి వెళ్ళిపోయింది.

రాత్రి పది గంటలు దాటింది. కమల గదిలో మంచంపై దొర్లుతోంది. ఆ గదికి ఎదురుగా వున్న గదిలో రాజ్యం, పిల్లలూ పడుకున్నారు. ఆలోచనా పరంపర మూర్తిని ఒక చోట నిలువనీయడం లేదు. ముందు గదిలో తారట్లాడుతున్నాడు. తాను దాల్చిన




ఇనుప కవచపు కుట్లు సడలుతున్నాయి. అంటీ అంటనట్లుగా ఈ జీవితం గడపడం, ఇట్లా ఎన్నాళ్ళో తెలియడం లేదు. తాననుభవించే సొమ్మంతా “ఎంగిలి కూడు ఫలితం” అని బెదురుతున్నాడు. ఏదో నిశ్చయం తనను వెన్నాడుతోంది. కాని, వెంటనే నైసర్గికమైన భావపరంపర, అస్పష్టమైన కుటుంబ బంధనం అతన్ని శాంతపరుస్తున్నాయి. వాతావరణం ప్రశాంతంగా వుంది. తనకెదురుగా వున్న గదిలో కమల నిశ్చింతగా పడుకున్నట్లు చూశాడు. కిటికీలోంచి బైటకు చూస్తున్నాడు. ఆ సందు మలుపులో ఆ దీపస్తంభం నీడలో ఎవరో స్త్రీ, పురుషులు ఆత్మీయంగా గుసగుసలాడుతున్నట్లు చూశాడు. ఏమిటీ లోకం అనిపించింది. అంతా ఇంతేనా? ఇదేనా సభ్యత? అనుకున్నాడు. సన్నగా తోట పూలమీద నుంచి గాలి వీస్తోంది. ఎదురు గదిలోకి చూశాడు. కమల కళామూర్తిగా పడుకున్నట్లుంది. ఏడాదిగా అణగివున్న పురుషత్వం తొంగి చూసింది. ముందుకు నడిచి కమలని సమీపించాడు. సుఖంగా నిద్రపోతున్నట్లుంది. ఆగి చూస్తున్నాడు. ఆమె ముంగురులు మొగంమీద పారాడుతున్నాయి. ఆమె ఉచ్ఛ్వాసనిశ్వాసాలకి రెపరెపలాడుతూ తాచుపాముల్లాగ బుసకొడ్తున్నాయి. ఆనాడు తనకు శివరావు కొని ఇచ్చాడని తెచ్చిన సూట్లూ, గేబర్డెయిన్ సూట్లూ, తాచుపాముల్లాగ కొరకొర చూసినాయి. జ్ఞప్తికి వచ్చింది. తాను వేసుకున్న నైటు సూటు. కమల ధరించిన జార్జెటు చీర అన్నీ తాచు పాముల్లాగ కంపరమెత్తిస్తున్నాయి. అతనిలో అశాంతిని రేకెత్తించాయి. నిలువునా వేళ్ళతోపాటు కదిలించేశాయి. తన గదిలోకి పోయాడు. అట్టడుగున పడివున్న పాత ధోవతి బయటకు తీశాడు. నైటు సూటువిప్పి ఆ ధోవతి కట్టుకున్నాడు. ఛర్రున రాజ్యం పడుకున్న గదిలోకి నడిచాడు. కొంచెం దూరంగా పిల్లలు పెద్ద మంచంపై పడుకొని నిద్రపోతున్నారు. నెమ్మదిగా ఆ గది తలుపులు చేరవేశాడు. అతని ఎదలోని రొద ఉపశమించింది.

కమల అంతా చూస్తూనే వుంది. ఇన్నాళ్ళకీ అగ్ని పర్వతం బద్దలయింది. ఆమె ఇక అలా పడుకోలేకపోయింది. ముందు గదిలోకి వచ్చి బరబరా ఏదో వ్రాసి అక్కడే పెట్టి చీకట్లో కలిసిపోయింది.

ఎప్పుడో తెల్లవారుఝామున మూర్తి వచ్చి తన మంచంమీద పడుకున్నాడు. వంటికి ఏదో గుచ్చుకుంది. ఉత్తరం తీసి చదివాడు.

మూర్తీ!

నీలో మండుతున్న అగ్నిశిఖలను ఈనాటికి గ్రహించాను. ఆ రోజు నుంచి ఈ రోజుదాకా ఎన్నడైనా నీ మనోతాపానికి కారణం చెప్తావేమోనని ఎదురు చూశా. నీ అనుమానాన్ని మనసులోనే పెట్టుకొని మ్రగ్గిపోయావు. శివరావు ఆస్తిని అనుభవిస్తానికి వున్న నీ సహనం, యథార్థం తెలుసుకుని సందేహ నివృత్తి చేసుకోవడంలో లేకపోయింది. మన వివాహానికి ముందు శివరావులోనే అసహ్యించుకున్న సంకుచితత్వం, స్వార్థపరత్వం ఈ రోజు మళ్ళా నీలోనే చూశాను. అసలు యథార్థం చెప్తున్నాను విను. అప్పటి మన దారిద్ర్యాన్ని సహించలేక నీవూ, పిల్లలయినా సుఖపడ్తారనే ఆశతో అతని ప్రవృత్తి తెలిసీ కూడా అతన్ని కలుసుకునేందుకు తయారయ్యాను. కాని, మన కెవ్వరికీ తెలియని ఒక రహస్యం అతడు బైటపెట్టాడు. అది నా జన్మ కారణం కాబట్టే నా అంతట నేనుగా నీకు చెప్పలేకపోయాను. ఇప్పుడిక భయం లేదు. శివరావు తండ్రి నన్ను తన కొడుక్కు ఎందుకు వద్దనేవాడో అప్పుడు అర్థమయింది. శివరావు తండ్రి ఈ రహస్యం కొడుక్కి ఒంటిగా పిలిచి చెప్పాడట. నా కన్నతల్లి అమాయకురాలు కావడంవల్ల శివరావు తండ్రి చేసిన ద్రోహానికి నేను ఫలితం. శివరావు తండ్రి నాకు ఇమ్మని ఆ రూపాయిలూ అవీ పంపాడు. విషయమంతా తెలుసుకుని ఆ తుచ్ఛ ధనాన్ని అసహ్యించుకున్నాను. కాని, నీవూ, పిల్లలూ మనస్సులో మెరిసి ఆ ధనాన్ని తిప్పికొట్టలేకపోయాను.

ఆ రోజు శివరావు నిన్ను కూడా కలుస్తానన్నాడు. కాని, నువ్వు బాధపడ్తావని ఇంట్లో లేవని అబద్ధమాడాను. నీ సుఖం కోసం ఎన్ని కష్టాలన్నా ఓర్చాను. మూర్తీ, ఒక ఒరలో రెండు కత్తులు ఇమడవు. ఈ రోజున నీ సుఖం కోసం నే వెళ్తున్నా, పిల్లల్నిద్దర్నీ చూచిపోదామని వచ్చాను. కాని, వాళ్ళు మీరున్న గదిలో వున్నారు. మీకంతరాయం కాకుండా పోతున్నా. సెలవు”.

కమల

“కమలా” అని మూర్తి అరిచిన అరుపు, తోటమాలి పెంచే కోడి కూసిన “కొక్కొరొకో” అనే తొలి కూతా రెండూ ఒక్కసారి ఆ భవనంలో మారుమ్రోగాయి. ఆ ఉత్తరంతోనే బయటపడబోతున్నాడు మూర్తి. అప్పుడే నిద్రలేచి వచ్చిన పెద్దవాడికి ఏమర్థమయిందో “నాన్నా” అంటూ తండ్రి కాళ్ళకి బందెం వేశాడు. గది వాకిట నిలబడివున్న రాజ్యంవైపు చూశాడు మూర్తి. ఎందుకో ఆమె కళ్ళల్లో నీటి బిందువులు తొణికిసలాడుతున్నాయి. ఏమిటో అంటున్నాయా నీళ్ళు. ఆమె మూర్తికి అర్థమయ్యేటప్పటికి దద్దరిల్లిపోయాడు. ఆమె మాట్లాడలేక కంటి నీళ్ళని పంపించింది. తీరిన అనుమానం, ఆరని ఆవేదన అతన్ని ఒక్క అడుగైనా ముందుకు వేయనీయలేదు.